క్లుప్తంగా

హైమాస్ట్ లైట్ ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిపారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ నిధులతో హైమాస్ట్ సెంటర్ లైట్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ పాషా, సర్పంచ్ ఆవుల కుమారివెంకన్న, వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ వెంకన్న, లింగన్న, రెమెడీస్, ఐల్లయ్య, పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నెహ్రూసెంటర్: సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 14నుంచి మే14 వరకు ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇంటింటికి సీపీఐ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెంకన్న, సాంబలక్ష్మి, రవి, లింగ్యానాయక్, లోకేష్, రవీందర్ పాల్గొన్నారు.

జార్జిరెడ్డికి నివాళి



గార్ల: నూతన విద్యా విధానం–2020 కి వ్యతిరేకంగా ఉస్మానియా గోల్డ్ మెడలిస్ట్ కామ్రేడ్ జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఎం.మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పవన్, శిరీష, పావని, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ రెడ్‌క్రాస్ కమిటీ మెంబర్ రావుల రవిచందర్‌రెడ్డి, నరేటి సత్తయ్య, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, వెంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పప్పుల మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమేరకు శుక్రవారం 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మృతుడి కూతురు స్పందన పేరుపై రూ.30వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. కార్యక్రమంలో కవిత, శ్రీరాంచందర్, రాజు, కుమారస్వామి, శ్రీను, సలీం, పాషా, యాకన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



దంతాలపల్లి: మండలం రెపోని గ్రామంలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత సాదు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని యువకులంతా అంబేడ్కర్ ఆశయసాధనకు అనుగుణంగా నడుచుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి శైలజ, ఎంపీటీసీ పద్మ, అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, శ్యాముల్, మలహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య పాల్గొన్నారు.

నివాళి

నెల్లికుదురు: మండలంలోని చిన్నముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్ తండ్రి రిటైర్డ్ టీచర్ చీకటి జనార్దన్ (75) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మాధవి నివాళులర్పించారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న సాదుల శ్రీనివాస్, నాయకులు



డోర్నకల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు



కేసముద్రం: వ్యవసాయ మార్కెట్‌లో పూలమాల వేస్తున్న చైర్ పర్సన్ నీలం సుహాసిని



మహబూబాబాద్ రూరల్: వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో నివాళి..



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



గూడూరు: పొనుగోడులో నివాళులర్పిస్తున్న చిన్నారులు



తొర్రూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



బయ్యారం: నివాళులర్పిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



మరిపెడ: అన్నదానం చేస్తున్న నవీన్, సింధూర



మహబూబాబాద్ అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బాంసెఫ్ నాయకులు



మహబూబాబాద్ రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో..



నర్సింహులపేట తహసీల్దార్ కార్యాలయంలో..



పెద్దవంగరలో..



తొర్రూరు రూరల్: వెలికట్టలో..



నెల్లికుదురు: నైనాల గ్రామంలో..



కొత్తగూడలో..



కురవిలో..



గార్ల: పూలమాల వేస్తున్న లక్ష్మణ్‌నాయక్



గంగారంలో..



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..

అంబేడ్కర్ విగ్రహానికి వీఓఏల వినతి

గూడూరు: ప్రభుత్వం ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వీఓఏల యూనియన్ జిల్లా కన్వీనర్ చింత మానిక డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడారు. ప్రభుత్వానికి సమస్యలు తెలిపేందుకు అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 17 నుంచి సమ్మె సైరన్ మోగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసును అధికారులతో పాటు బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అందించి, ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వీవోఏలు దారం శ్రీలత, మల్లేష్, కళ్యాణ్, సుగుణ, వెంకటలక్ష్మి, పద్మ, రాజు, సుధాకర్, శారద పాల్గొన్నారు.



గూడూరు: అంబేడ్కర్ విగ్రహానికి సమ్మె నోటీసు ఇస్తున్న వీఓఏలు

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నెహ్రూసెంటర్: ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి అన్నారు. వీఓఏల సమస్యలను పరిష్కరించాలని అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దివ్య, కృష్ణవేణి, లలిత, పవన్, ఉమా, శైలజ, పాల్గొన్నారు.

గార్ల: గ్రామ దీపికలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, గ్రామదీపికలు ఉమ, వినోద, అనిత, మనోహర్, రజిని, సునీత, వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాల్వలో పడి యువకుడి గల్లంతు

పెద్దవంగర: కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాల్వలో పడి ఓ యువకుడు గల్లంతైన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లికుదురు మండలం మదనతుర్తి స్వస్థలం కాగా ప్రస్తుతం హన్మకొండలోని నివాసం ఉంటున్నారు. గుగులోత్ రాంజా–కళమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్దవాడు గుగులోత్ చరణ్ (29) గత ఐదు నెలల క్రితమే పాలకుర్తి మండలం అయ్యాంగారిపల్లె ఎల్లమ్మగడ్డకు చెందిన ఉమతో పెళ్లి జరిగింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. పెద్దవంగర మండలంలోని గంట్లకుంట శివారు అమర్‌సింగ్ తండాలో తమ బంధువు జాటోతు అమర్‌సింగ్ మృతి చెందాడు. శుక్రవారం తన తల్లిదండ్రులతో కలిసి అంత్యక్రియలకు వచ్చాడు. అనంతరం కాలకృత్యాలు తీసుకునేందుకు ప్రక్కనే ఉన్న ఎస్సారెస్పీ కాల్వలోకి ర్యాంపు వెంబడి దిగి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కాల్వలో పడిపోయాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించేందుకు తాడు విసిరిన ఈత రాకపోవడంతో నీటి ప్రవాహ వేగంలో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

కేసముద్రం: అనారోగ్యంతో మృతి చెందిన తల్లికి చిన్నకూతురు తలకొరివి పెట్టిన సంఘటన ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. నెక్కొండ మండలం అలంకానిపేటకు చెందిన మంగిశెట్టి మల్లమ్మ(105)కు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈక్రమంలో పెద్దకూతురు, భర్త మృతిచెందగా, అయ్యగారిపల్లిలో ఉంటున్న చిన్న కూతురు సుభద్ర వద్ద ఉంటుంది. ఈమేరకు అనారోగ్యంతో మల్లమ్మ మృతిచెందగా, ఆమె కూతురు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణ, జయంతి ఉత్సవాలకు మానుకోట జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, తండా జీపీల నుంచి బీఆర్ఎస్, దళితులు, వివిధ సంఘాల నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. మానుకోట జిల్లా నుంచి 19 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని, సుమారు 1500 మంది వెళ్లారని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆర్.సన్యాసయ్య తెలిపారు.

గూడూరు/మరిపెడ రూరల్: హైదరాబాద్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణకు శుక్రవారం నాయకులు వెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరె వీరన్నయాదవ్, జలగం సంపత్‌రావు, నూకల సురేందర్‌యాదవ్, మన్మోహన్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, కతార్‌సింగ్, వెంకన్న, రహీంపాషా, మరిపెడ ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి,



మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులు

కార్యదర్శులు లెనిన్, రామకృష్ణ, వెంకన్న, బుచ్చయ్య ఉన్నారు.

డోర్నకల్: డోర్నకల్ నుంచి మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్లు బోరగళ్ల శరత్, బసిక అశోక్‌తో పాటు ఎంపీడీఓ అపర్ణ ఆధ్వర్యంలో 50 మంది బస్సులో తరలివెళ్లారు.

'నిరుద్యోగ మార్చ్'కు తరలిరండి



డోర్నకల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

గూడూరు/డోర్నకల్: హన్మకొండలో నేడు కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు జరుగు నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి యువత కదలిరావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరు వెంకన్న, బీజేపీ నియోజకవర్గ ప్రభారి ఈవీ రమేష్ కోరారు. శుక్రవారం నిరుద్యోగ మార్చ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, రాంబాబు, సమ్మెట సుధాకర్‌గౌడ్, పడాల నాగరాజు, లక్ష్మణ్‌నాయక్, నాగేశ్వర్‌రావు, దేవా, ఉపేందర్, జయరాజ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సంఘాల నాయకులు

మహబూబాబాద్ అర్బన్: మహనీయుల స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న మతోన్మాదాన్ని తిప్పికొట్టాలని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి, రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్, జ్యోతి బాపూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, జార్జిరెడ్డి చిత్ర పటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు రమేష్, విష్ణువర్ధన్, ఉపేందర్, సువర్ణ, సైదుల్ రెడ్డి, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, విజయ, సత్యం పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం పోరాడాలి

పెద్దవంగర: రాబోయే రోజుల్లో బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలని బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానికంగా ఉన్నటువంటి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బీఎస్పీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిలుక మల్లేష్, రాంపాక భిక్షం, శ్రీకాంత్, ఆకారపు మహేష్, గణేష్, మురళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

గార్ల: రాష్ట్రంలో ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు. ఈమేరకు శుక్రవారం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గార్లలో 50 బైక్‌లతో ర్యాలీ నిర్వహించి ఆయన



పెద్దవంగర: బీఎస్పీ జెండాను ఆవిష్కరిస్తున్న కిరణ్

మాట్లాడారు. బీఎస్పీ పార్టీ మేనిఫెస్టోను పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేష్, రామ్‌కుమార్, మంగీలాల్, సంతోష్, సీతారాం, వాగ్యా, జీవన్, వీరన్న, భావ్‌సింగ్, గాంధీ, గోబిన్, ప్రశాంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

దంతాలపల్లి: కేటీఆర్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీక్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలన్నారు. నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో వరంగల్ కాకతీయ క్యాంపస్ నుంచి హనుమకొండ వరకు జరిగే నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సందెల శ్రీనువాస్, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో యోగా



డోర్నకల్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా సిబ్బంది యోగా సాధన చేశారు. ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ సీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

సంకీసలో ఇఫ్తార్ విందు

డోర్నకల్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెరుమాళ్లసంకీస గ్రామంలోని మసీదులో శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

భూమి పూజ

మరిపెడ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తానంచర్ల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహా ప్రతిష్టకు సర్పంచ్ దిగజర్ల శ్వేతాముఖేష్ ఆధ్వర్యంలో విగ్రహ దాత రామసహాయం సత్యనారాయణరెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుగులోతు రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాశం నరేష్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, తేజావత్ భరత్‌కుమార్, సీత వెంకన్న, భద్రయ్య, అంజి, గణేష్ పాల్గొన్నారు.

నాయకులకు క్షమాపణ చెప్పాలి

దంతాలపల్లి: డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, ఎంపీ కవితకు రాజకీయ జీవితం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ మండల అధ్యక్షుడు బట్టు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మండలకేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులను తిడుతుంటే పక్కన ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ వారించకపోవడం హేయమైన చర్య అన్నారు. వెంటనే కాంగ్రెస్ నాయకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ శారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సతీష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సాదు లింగారెడ్డి, బీసీ సెల్ తండ రామన్న, నాయకులు వాసు, సతీష్, మురళి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బట్టునాయక్

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నెహ్రూసెంటర్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మూడు వందల మంది రోగులకు, వృద్ధులకు పండ్లు శుక్రవారం సంఘ మిత్ర సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ.. మహనీయుడు అంబేడ్కర్ చూపిన బాటలో నడవాలని, మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వైద్యులు బాలునాయక్, బోడ్ల మధుసూదన్‌రావు, సంఘమిత్ర సంస్థ గౌరవ అధ్యక్షుడు ఏర్పుల వీరస్వామి, అధ్యక్షుడు గుడెల్లి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య పాల్గొన్నారు.

